## ప్రమాణాలు పెంపు..

# పరిశోధనలు బలోపేతం

**'న్యూస్‌టుడే'తో మహిళా వర్సిటీ వీసీ వి.ఉమ**




తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో వందలోపు స్థానం సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, విద్యా ప్రమాణాలు, పరిశోధనల బలోపేతం, విద్యార్థినుల ప్రవేశాల పెంపు, అకడమిక్ ప్రతిష్ఠ పెంచడం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.ఉమ 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు.

### ఆంగ్లభాషపై పట్టు సాధించేలా

వర్సిటీలో చాలామంది గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. మంచి ఉద్యోగాలు సాధించాలంటే ఆంగ్ల భాషపై పట్టు ఉండాలి. ఇంటర్వ్యూలను ఎదుర్కొనడానికి అమెరికా నుంచి ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఫెలో ఒకరు వర్సిటీలో పని చేస్తున్నారు. ఆమె శిక్షణతో ఎంతో మార్పు వచ్చింది.

### నాణ్యమైన జర్నల్స్‌కు అవకాశం

విదేశీ విద్యార్థినులు వర్సిటీలో చదువుకోడానికి, పరిశోధనలు కొనసాగించడానికి అవకాశం కల్పిస్తున్నాం. ఇంటర్నేషనల్ హాస్టల్ నిర్మిస్తున్నాం. జర్నల్స్‌ను ప్రోత్సహించేందుకు, పబ్లికేషన్లను పెంచేందుకు గతేడాది గ్యానవి, గమనం పేరుతో జర్నల్స్ ప్రారంభించాం. మన దేశంతోపాటు ఇతర దేశాల నుంచి ప్రచురణ కోసం జర్నల్స్ వస్తున్నాయి.

### నూతన భవనాలు

సెరికల్చర్, బోటనీ, జువాలజీ అధ్యాపకులు, విద్యార్థినులు పరిశోధనలు చేసుకోవడానికి వీలుగా నానో టెక్నాలజీ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫార్మసీ, బయోటెక్నాలజీ విభాగాల కోసం డ్రగ్ డెలివరీ, డ్రగ్ డిస్కవరీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవనం, సోషల్ సైన్సెస్ పరిశోధనల కోసం సోషల్ ఇన్నోవేషన్ సెంటర్ అండ్ ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ భవనం అందుబాటులోకి రానుంది. పరిశోధనలు చేసుకోవడానికి రూ.20 కోట్ల విలువైన పరికరాలు కొనుగోలు చేయనున్నాం.

### పీహెచ్‌డీలు త్వరగా పూర్తయ్యేలా..

గతంలో పలు కారణాలతో వర్సిటీలో పీహెచ్‌డీలు పూర్తిచేయడానికి ఎక్కువకాలం పట్టేది. చాలామంది వివాహాలు, కుటుంబ బాధ్యతలు తదితర కారణాలతో పీహెచ్‌డీలు త్వరగా పూర్తిచేయడం లేదు. వారితో మాట్లాడి సమయానికి పూర్తయ్యేలా గతేడాది నుంచే చర్యలు తీసుకున్నాం. పరిశోధకులు, గైడ్లతో సమావేశం నిర్వహించి ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలనే నిబంధన పెట్టాం. దీంతో 2025లో 78 మంది పూర్తిచేశారు.

### పబ్లికేషన్ల పెంపునకు చర్యలు

గతేడాది నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో వర్సిటీ 101-150 ర్యాంకు సాధించింది. 2027 లోగా వందలోపు ర్యాంకు సాధించాలన్న లక్ష్యంతో వీసీగా బాధ్యతలు తీసుకోగానే సమీక్షించాం. ప్రాజెక్టులు, పబ్లికేషన్లు, పీహెచ్‌డీల్లో వెనుకబడ్డాం. దీన్ని అధిగమించేందుకు పీఎం ఉష సాఫ్ట్ కాంపోనెంట్ యాక్టివిటీ-12 కింద రూ.5.50 కోట్లు ప్రాజెక్టులకు మంజూరు చేశాం.

# విద్యార్థినులకు స్వీయ రక్షణ శిక్షణ

**తిరుపతి, ఫిబ్రవరి 18(సదా మీకోసం)**



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన విభాగం మరియు నర్సింగ్ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉన్నత విద్యా అభియాన్ సాఫ్ట్ భాగం--ఆరు కింద ప్రాణరక్షణ నైపుణ్యాలపై నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థినులకు స్వీయ రక్షణపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కెన్ బు కాయ్ సిటోరియు కరాటే స్కూల్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు రత్నాకర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, సమయోచితంగా నిర్ణయాలు తీసుకోవడం, వేగంగా స్పందించడం మరియు తమను తాము సమర్థంగా రక్షించుకోవడం వంటి నైపుణ్యాలు ప్రతి మహిళకు అవసరమని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని ప్రమాదకర పరిస్థితుల్లో స్వీయ రక్షణ సాధనంగా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్ల ఈ నైపుణ్యాలను అభ్యసించి జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. శిబిర సమన్వయకర్తలు డాక్టర్ నీరజ, డాక్టర్ గంగాభవాని మాట్లాడుతూ, సమాజంలో మహిళల భద్రత దృష్ట్యా స్వీయ రక్షణ పద్ధతులు నేర్చుకోవడం అత్యంత అవసరమని అన్నారు. మహిళలు ఎక్కడ ఉన్నా, ఏ పరిస్థితిలో ఉన్నా తమను తాము కాపాడుకునే సామర్థ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినులలో ఆత్మవిశ్వాసం, ధైర్యం, చురుకుదనం పెంచుతాయని చెప్పారు. మహిళలు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా మరింత ధైర్యంగా ముందుకు సాగగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రికా, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



స్టెమ్ సింపోజియంలో పాల్గొన్న ప్రముఖులతో విద్యార్థినులు

# ఆత్మవిశ్వాసంతోనే అభివృద్ధి

**ఏర్పేడు, న్యూస్‌టుడే:** ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడంతో మగవారితో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధిని సాధించవచ్చునని కెనడాలోని డల్హౌసీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కిమ్ బ్రూక్స్ తెలిపారు. తిరుపతి, దిల్లీ ఐఐటీలతో పాటు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఐసర్‌లో శనివారం స్టెమ్‌లో మహిళా నాయకులను రూపొందించడం అనే అంశంపై ఆదివారం సింపోజియం నిర్వహించారు. 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు హాజరయ్యారు. వర్చువల్ విధానంలో సమావేశానికి హాజరైన ప్రొఫెసర్ కిమ్ బ్రూక్ మాట్లాడుతూ మహిళలతో నాయకత్వ మార్గాలను పెంపొందించడంతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధికమించి శక్తివంతమైన మహిళా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, నిపుణులను తీర్చిదిద్దేంకు స్టెమ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వివిధ ఆలోచన నైపుణ్యాలను చర్చించారు. ప్రొఫెసర్ వసుధారాణి, డా.పూజావ్యావహారే, శిల్పాశర్మ, విద్యావతి, వనీత్‌కశ్యప్, ఉమా రామకృష్ణన్, డా.సుధీర్ వరదరాజన్ పాల్గొన్నారు.

# మహిళల్లో నాయకత్వ లక్షణాలు పుష్కలం



సింపోజియంకు హాజరైన మహిళా అధ్యాపకులు, ప్రొఫెసర్లు

ఏర్పేడు: మహిళలకు అవకాశాలను కల్పిస్తే అన్ని రంగాల్లో రాణించడంతోపాటు సమృద్ధిగా నాయకత్వ లక్షణాలను పెంచుకుంటారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి సమీపంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)తిరుపతి, ఢిల్లీ ఐఐటీ, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సంయుక్తంగా 'మహిళా నాయకులను రూపొందించడం' అనే అంశంపై శనివారం జాతీయ సింపోజియం నిర్వహించారు. సింపోజియంలో తిరుపతి, చుట్టుపక్కల ఉన్న వివిధ సంస్థల నుంచి 50 మంది అధ్యాపకులు, పరిశోధకులు హాజరయ్యారు. కెనడాలోని డల్హౌసీ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కిమ్ బ్రూక్స్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సింపోజియంను డాక్టర్ వసుధారాణి దేవనాథన్(ఐసర్, తిరుపతి), డాక్టర్ పూజా వ్యావహారే(ఐఐటీ, తిరుపతి), డాక్టర్ శిల్పి శర్మ (ఐఐటీ, ఢిల్లీ), ప్రొఫెసర్ ఎం.విద్యావతి (పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి) నిర్వహించారు. అంతర్‌దృష్టితో కూడిన చర్చలతో ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లను చేపట్టారు. ప్రొఫెసర్ ఉమా రామకృష్ణన్ (ఎన్‌సీబీఎస్), డాక్టర్ సుధీర్ వరదరాజన్(ఐఐఐటీడీఎం, కాంచీపురం), డాక్టర్ జేస్ ప్రసాద్(ఐఐటీ, మద్రాస్) మహిళల నాయకత్వ లక్షణాలపై ప్రసంగించారు.



## బడ్జెట్‌పై అవగాహన అవసరం

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లపై ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని ఎస్వీయూ ఎకనామిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఎంకే నాయుడు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సి

**విజేతలతో ఆచార్య ఎంకే నాయుడు, అధ్యాపకులు**



## పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఏన్ఎస్ఎస్ యూనిట్లు అలిపిరి డిపో, బాలాజీ లింకు బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ యువజన అధికారి, ఆర్ సైదా ముఖ్యఅతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ప్రాముఖ్యత గా నిలుస్తుందన్నారు. ఇది ఇంట్లో చుట్టుపక్కల ప్రాంతాలలో క్రమశిక్షణ, పరిశుభ్రత పట్ల బాధ్యతాయుత భావాన్ని పెంపొందించడంలో ఎలా సహాయపడుతుందో హైలైట్ చేశారు. పరిశుభ్రత ప్రాముఖ్యత ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవడంలో వ్యక్తుల పాత్ర గురించి అవగాహన కల్పించి అలిపిరి డిపోలో శుభ్రపరిచే సెషన్‌తో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. అలిపిరి డిపో పరిసరాల సమీపంలో దాదాపు 40 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు, సగం టోన్ చెత్తను సేకరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐవీ లలిత కుమారి, అలిపిరి డిపో మేనేజర్ ఎస్. హరిబాబు పాల్గొని పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో స్వచ్ఛంద సేవకులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ప్రయత్నాలు సమాజ శ్రేయస్సుకు నేరుగా ఎలా దోహదపడతాయో నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. విశాలి, డాక్టర్ కె.రుక్మిణి, అలిపిరి డిపో పుష్ప లత అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్, ప్రభాకర్ అసిస్టెంట్ మేనేజర్, అలిపిరిలోని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన ఒప్పందం



అవగాహన ఒప్పంద పత్రాలతో మహిళా వర్సిటీ అధికారులు

**తిరుపతి రూరల్:** శ్రీలంక దేశంలో స్థిర పడిన తెలుగు వారికి తెలుగు భాష, సంస్కృతిని నేర్పడానికి శ్రీ పద్మావతీ మహిళా యూనివర్సిటీలోని తెలుగు అధ్యయన శాఖ ముందుకు వచ్చింది. బోధన, అభ్యసన, అకడమిక్ సాంస్కృతికతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలుగు అధ్యయన శాఖ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తెలుగు నెరవు శ్రీకాళహస్తి మధ్య గురువారం అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు సంయుక్తంగా బోధన, అభ్యసన కార్యక్రమాలు, సాంస్కృతిక, సాహిత్య, విద్యా కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించటానికి పరస్పర సహకారం అందించుకోనున్నారు. ఈ అవగాహన ఒప్పందంతో శ్రీలంకలోని తెలుగు విద్యార్థులకు తెలుగు భాషను నేర్పడమే కాకుండావారి మూలాలను తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఆర్. ఉష, డీన్ ఆచార్య సి.వాణి, తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతిపాల్గొన్నారు.

## కళాపై ఆదరణతో ప్రోత్సాహం ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కళాపై ఆదరణతో ప్రోత్సాహం, గుర్తింపు ఉండాలని, అది నేటి సమాజంలో లోపించిందని, సంగీత సాహిత్య అధ్యయనం చేపట్టడం మానవని పూర్వజన్మ సుకృతం అని పలువురు వక్తులు పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలుగు సాహితీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యయన



శాఖ అధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి హాజరై దాదాపు 3 శతాబ్దాలుగా శాఖలో సాహితి సమితి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ కార్యక్రమం పటిమ అలవడుతుందన్నారు. తెలుగు సాహితీ సమితి సలహాదారు డా. డి.యువశ్రీ మాట్లాడుతూ సాహితీ సమితి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ వున్న ఈ కార్యక్రమాలు కోవిడ్ ఫాండమిక్ లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఆన్లైన్లో జరగడం శాఖ గొప్పతనం అని అన్నారు. డా.వై.పరమేశ్వరయ్య "వాగ్గేయకారుల కవితా వైశిష్ట్యం" అనే అంశంపై మాట్లాడుతూ వాగ్గేయకారుల వాక్కు, గేయాన్ని వారే స్వరపరచుకున్నారని ఇది వాగ్గేయకారుల తత్వమన్నారు. నాటి సాహిత్యం అనేది సంగీత పరంగా ఉండేదని, భగవద్గీతను శ్రీకృష్ణుడు సంగీతంగా ఆలపించారని, రామాయణం కూడా లవకుశల గానం ద్వారా లోకంలో విధితమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.వై.సుభాషిణి, డా.బి.లక్ష్మీ ప్రియ, పి.మాధవి, కె.వసంత శోభారెడ్డి, సి. హెచ్.ప్రవల్లి రాజరాజేశ్వరి బాయి, పీజీ విద్యార్థినులు పాల్గొన్నారు.

## సంగీత నృత్య కళలపై అవగాహన అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంగీత నృత్య కళలపై అవగాహన అవసరమని డా.కొమండూరి వెంకట కృష్ణ అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీలోని సంగీత నృత్య లలిత కళల విభాగంలో బుధవారం సీఎం ఉష అక్టివిటీ 29లో భాగంగా వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మనోధర్మ సంగీతం లోని మొదటి భాగమైన రాగాలాపన అందులో తోడి, శంకరాభరణం, బేగడ, కాంభోజి, భైరవి రాగాల గురించి తానం, స్వరకల్పన ఎలా సాధన చేయాలో సాధనా మెళకువలను విద్యార్థులు సునాయాసంగా తెలియజేశారు. డీన్, పీఎం ఉష కోఆర్డినేటర్ సి.వాణి ఇలాంటి వర్క్ షాప్స్ చేపట్టడం వల్ల సంగీతం కఠిన సాధన, గొప్పతనం తెలుసుకునే అవకాశం ఉంటుందని, మరిన్ని ఇలాంటివి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంగీత విభాగానికి హెచ్‌ఓడి ఆర్.ఎన్.ఎస్. శైలేశ్వరీ, డాన్స్ ఫ్యాకల్టీ హిమబిందుకు అభినందనలు తెలియజేశారు.

## ఆంగ్లభాషణం.. భయం వీడితే భూషణం

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** భయం, అపోహలు వీడితే ఆంగ్లంలో సులువుగా సంభాషించొచ్చని అమెరికా నుంచి విచ్చేసిన ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఫెలో అంజలా సూజన్ బకూలా, శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఆంగ్ల విభాగాధిపతి హరిపద్మారాణి పేర్కొన్నారు. వర్సిటీలో గురువారం మైక్రోబయాలజీ విద్యార్థినులకు ఆంగ్లంలో నిర్వహించిన భావవ్యక్తీకరణ నైపుణ్యాల కార్యశాలలో వారు మాట్లాడారు. ఆంగ్లంలో మాట్లాడాలంటే చాలామంది భయపడుతుంటారని, తక్కువ పదాలతో సులువుగా ఆంగ్లం మాట్లాడటం నేర్చుకోవచ్చన్నారు.



**విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అంజలా సూజన్ బకూలా, హరిపద్మారాణి**

Published by: Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502